## మాస్టర్ మైండ్ స్కూల్‌లో విద్యార్థులకు అవగాహన సదస్సు



భూపాలపల్లి జులై 07(వుదయం విలేకరి) భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మాస్టర్ మైండ్ స్కూల్లో మంగళవారం షీ టీం, భరోసా టీం సంయుక్తంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, వీధి వేధింపులు (స్ట్రీట్ హరాస్‌మెంట్), వ్యక్తిగత భద్రత, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వీడియో కాల్స్‌కు స్పందించవద్దని, సోషల్ మీడియాలో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని సూచించారు. విద్యార్థినులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై పూర్తి దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. పాఠశాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, మహిళలు లేదా బాలికలపై ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా వెంటనే షీ టీంను సంప్రదించాలని తెలిపారు. షీ టీం మొబైల్ నంబర్ 8712658162కు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచి నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వివరించారు.

అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 సేవలను వినియోగించుకోవాలని, సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్, భరోసా ఎస్ఐ స్వప్న కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**137 కోట్లతో పాకాల కాలువలకు కాంక్రీట్ తో మరమ్మతులు సెటర్ల నిర్మాణాలు.**
**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యం.**
**అద్వాన స్థితిలో ఉన్న రోడ్లకు మరమ్మతులు.**
**పలు గ్రామాలలోని మహిళా బిల్డింగులకు అంగన్వాడి కేంద్రాలకు భూమి పూజలు.**
**ఆరు నెలల్లోనే అన్ని భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి.**
**నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**

ఖానాపురం, జూలై 7 (వుదయం ప్రతినిధి):మహిళా సంఘాలతో పాటు బడుగు బలహీన వర్గాల మహిళలను, సన్న చిన్న కారు రైతు కుటుంబాల మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వశీ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గ మండల గ్రామాల ప్రజలకు మహిళల సంఘాలకు రైతులకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలలోని నూతన మహిళా బిల్లింగ్ లకు అంగన్వాడి కేంద్రాలకు నియోజకవర్గ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో నాయకులతో కలిసి పలు భవనాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. మండలంలోని దబ్బీర్ పేట గ్రామంలో మహిళా సమాఖ్య భవనం,అంగన్వాడీ భవన నిర్మాణం, పర్శతండాలో అంగన్వాడీ భావన నిర్మాణం, అశోకనగర్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణం, బుధరావుపేట గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం అదనపు గదుల నిర్మాణం, అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణం, రాగంపేట గ్రామంలో మహిళా సంఘం భవనం, అంగన్వాడీ భవనం నిర్మాణం, కొత్తూరు గ్రామ పంచాయతీ భవనం పనులకు పునః ప్రారంభం, రంగాపురం గ్రామంలో మహిళా సంఘం భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేసుకుంటూ వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందించుకుంటూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసుకుంటూ మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యశీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని మండల ప్రజలకు మహిళలకు రైతులకు నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే తెలుపుతూ, ఈ ప్రాంత రైతాంగం కోసం పాకాల సరస్సు కాలువల మరమ్మతులు సెటర్ల నిర్మాణం కాలువలను కాంక్రీట్తో మరమ్మతుల నిర్మాణం కోసం 137 కోట్ల నిధుల మంజూరు అయ్యాయని తెలుపుతూ, ఇట్టి నిధులతో తొందర్లోనే పనులు ప్రారంభించి మొదటి ఆయకట్టు నుంచి చివరి ఆయకట్టు వరకు కాంక్రీట్ తో కాలువల నిర్మాణం చేసి చివరి ఆయకట్టు వరకు నీటిని సమృద్ధిగా పాకాల సరస్సు నీరు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వము ఎమ్మెల్యే దొంతి ముందుకు వెళుతున్నట్లు తెలుపుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ముందుకు పోతుందని ప్రజలకు తెలుపుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలుపుతూ, అద్వాన స్థితిలో ఉన్న రోడ్లను తక్షణమే సంబంధిత శాఖల అధికారులు సంబంధిత కాంట్రాక్టర్లతో మరమ్మతులు చేపిస్తారని ఆయా గ్రామాల ప్రజలకు తెలుపుతూ, రంగాపురం గ్రామంలోని ప్రజలు మహిళలు రైతులు అడిగిన సమాధానానికి ఎమ్మెల్యే ఇప్పటివరకు మూడుసార్లు కాలువలలో పూడికతీత పనులు చేసినట్లు తెలుపుతూ, అయినా కూడా చివరి పెట్టడం ఆయకట్టు వరకు నీరు అందకపోవడానికి గల కారణాలను ప్రజలకు వివరిస్తూ 137 కోట్లు మంజూరు అయ్యాయని అట్టి నిధులతో తొందర్లోని మొదటి నుంచి చివరి వరకు కాంక్రీట్తో కాలువల నిర్మాణం పూర్తి చేసి చివరి ఆయకట్టు రైతు వంట పొలంకు నీరు అందించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయా గ్రామాల రైతులకు మహిళలకు ప్రజలకు నాయకులకు ఎమ్మెల్యే తెలుపుతూ, అవసరమైతే వాగు నుండి కాలువలోకి నీటిని మోటార్ల ద్వారా లిఫ్టు చేసే ఆలోచన కూడా చేస్తున్నట్లు రంగాపురం కొత్తూరు గ్రామాల రైతులకు మహిళలకు నాయకులకు తెలిపారు. ఎమ్మెల్యే దృష్టికి సర్పంచ్ పిండి అనుష కుమార్ గ్రామంలోని అంగన్వాడి భవనానికి, గౌడ సంఘం భవనానికి, యాదవ సంఘం భవనాలు అసంపూర్తిగా ఉన్నాయని వీటితోపాటు యాదవకాలిలోని మూడు సీసీ రోడ్లను నిర్మించాలని సర్పంచ్ ఎమ్మెల్యేని కోరగా. తక్షణమే మిగిలిన పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలుపుతూ, గొల్లవాడలో మూడు వాడలకు సీసీ రోడ్డు నిర్మాణాలను తొందర్లోనే నిధులు మంజూరు చేయిస్తానని సర్పంచ్కి ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎంపీడీవో వనపర్తి అద్వైత, సీఐ సాయిరమణ, ఎస్ఐ రామ్మోహన్, ఆత్మ డివిజన్ చైర్మన్ యద్ల బిక్షంరెడ్డి, చైతన్య మండల సమైక్య ఏపిఎం రమాదేవి, ఎంపీఓ సునీల్ కుమార్ రాజ్, సర్పంచులు దానసరి సురేష్, జాడి అచ్యుతం, పెసరు రాణి, ఎలగందుల రాజు, జాటోత్ వినోద్ కుమార్, పిండి అనూషకుమార్, వీరితోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు,నునావత్ మోహన్, గాదుదల జగ్గయ్య, సొసైటీ పర్సన్లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ బాధ్యులు నాయకులు, మహిళా నాయకురాలు, ఆయా గ్రామాల మహిళా సంఘాలు, పార్టీ కార్యకర్తలు ప్రజలు వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మందకృష్ణ మాదిగ జన్మదిన ఘనంగా వేడుకలు

**– ఏంఆర్ పిఎస్ జెండా ఆవిష్కరణ**

పర్వతగిరి, జులై 7 ( వుదయం ప్రతినిధి ) : పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో పర్వతగిరి మండలం ఇన్చార్జ్ బాబు రాజు యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం మరియు ఎమ్మార్పీఎన్ 32 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది,



అనంతరం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో దళితరత్న అవార్డు గ్రహీత చిన్నపాక శ్రీనివాస్, అంబేద్కర్ ఫిలాసఫీ అవార్డు గ్రహీత జంగిలి బాబు, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, బొట్ల కనకరాజు,బొట్ల భాస్కర్, బొట్ల మధు, చిన్నపెల్లి శ్రీనివాస్, వర్షం యాకయ్య, జిల్లా సన్నీ, బొట్ల నవీన్, ఆబర్ల వంశీ, అన్న చిన్న పెల్లి జయంత్, సింగారపు నిఖిల్, బొట్లరఘు మోహన్, బొట్ల సిద్ధు, డబ్బేటా సుకుమార్, చిన్న పెల్లి రోహిత్, హరిశం సిద్ధు, బొట్ల చిన్న వెంకటేశ్వర్లు, పసుల కుమార్, తదితరులు పాల్గొన్నారు

### ఈ మూడు గ్రామాల రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం.

***భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్.***



ఖానాపురం, జూలై 7 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రం నుండి రంగాపురం వెళ్లే రహదారి రాగంపేట, కొత్తూరు, రంగాపురం గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి ప్రజలు వాహనాలు నడవలేని తిరుగలేని పరిస్థితిలో రహదారి ఉందని ఇటి రహదారి నిర్మాణం చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండలంలోని పలు గ్రామాలతో పాటు రాగంపేట కొత్తూరు రంగాపురం గ్రామాల్లోని పలు నూతన భవనాలకు భూమి పూజలు చేయడానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే ఈ రాహదారి పరిస్థితిని స్వయంగా చూసైనా తక్షణమే రహదారికి మరమ్మతులు చేయించాలని భారతీయ జనతా పార్టీ తరపున ఈ మూడు గ్రామాల ప్రజల తరపున కోరుతున్నట్లు తెలిపారు.

### ప్రతి ఇంటికి సమానంగా తాగునీరు అందించేందుకు కంట్రోల్ వాల్స్ ఏర్పాటు



నాగిరెడ్డిపేట,జూలై 7 (వుదయం): నాగిరెడ్డిపేట మండలంలోని జప్తి జానకంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి సరఫరా నల్లాలకు కంట్రోల్ వాల్స్ లేకపోవడంతో కొన్ని ఇళ్లకు నీరు తక్కువగా, మరికొన్ని ఇళ్లకు ఎక్కువగా అందుతున్న సమస్యను గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్తుల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ వర్షిణి--పరమేష్ సమస్యను పరిశీలించి, ప్రతి ఇంటి తాగునీటి నల్లాలకు కంట్రోల్ వాల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ చర్యతో ప్రతి ఇంటికి సమానంగా తాగునీరు అందేలా ఏర్పాట్లు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ తీసుకున్న ఈ చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారానికి చర్యలు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వర్షిణి--పరమేష్, పంచాయతీ కార్యదర్శి శంకర్, మిషన్ భగీరథ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అనారోగ్యం పాలైన వ్యక్తులకు సీఎం నిధి అండ.

**బాధితులకు 33వేల రు చెక్కుల పంపిణీ.**
**గ్రామ పార్టీ అధ్యక్షుడు కమాలుద్దీన్.**



ఖానాపురం, జూలై 7 (వుదయం ప్రతినిధి):ముఖ్యమంత్రి సహాయ నిధి అనారోగ్యం పాలైన ప్రమాదాల గురైన వ్యక్తుల కుటుంబాలకు అండగా ఉంటుందని గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే కమాలుద్దీన్ తెలిపారు. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన బొంత సోమయ్యకు 21వేయి, ఎస్.కె రజాక్ 12వేలు రూపాయుల విలువ గల చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారంతో మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేసినట్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి మేకల వరదయ్య, మాజీ సర్పంచ్ భూక్య నరసింహ, మాజీ ఎంపీటీసీ బోదాస్ రాజయ్య, వార్డు సభ్యుడు ఆబోతు రవికుమార్, నాయకులు ఎస్ కే యాకూబ్ పాషా, మహబూబ్ పాష, వేల్పుల యాకన్న, మంచే అశోక్, ఓర్సు సంపత్, బొంత కుమార్, కరీంపాషా, బొంత గంగయ్య, మారబోయిన వెంకటయ్య, ఓర్సు శేఖర్, వల్లేపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ వర్గీకరణ పోరాటంలో మందకృష్ణ మాదిగ కృషి మరువలేనిది



కొత్తగూడ, జూలై 7(వుదయం ప్రతినిధి):పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు చింత అనిల్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్-ఎంఎస్‌పి జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య మాదిగ పాల్గొని ప్రసంగించారు.?ఈ సందర్భంగా యాకయ్య మాదిగ మాట్లాడుతూ, “32 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేసి, మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకోవడంలో మందకృష్ణ మాదిగ పోషించిన పాత్ర అద్వితీయమని అన్నారు. కేవలం మాదిగలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు జరిగిన అన్యాయాలపై నిరంతరం గళమెత్తే ప్రజా నాయకుడు ఆయన” అని కొనియాడారు.?మండల కేంద్రంలోని మాదిగ బిడ్డలు ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అప్పుడే మందకృష్ణ మాదిగ ఆశయం నెరవేరుతుందని ఆయన పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి బాల్య శంకర్ మాదిగ, మండల కార్యదర్శి మిడతపల్లి విక్రమ్ మాదిగ, అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాయుడు మాదిగ, కోశాధికారి గుడెలి రవి మాదిగ, నాయకులు మిడతపల్లి రవి మాదిగ, గాదరి రాంబాబు, మైసూ సమ్మయ్య, పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులు డేవిడ్ పాల్, వెంకటయ్య, కొమ్ము వినయ్, రామచందర్, రాకేష్, పందు, కొమ్ము రేణుక, సమ్మక్క, మిడతపల్లి ప్రసన్న మాదిగ, సౌజన్య, మిడతపల్లి ప్రిన్సి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పంట మార్పిడి చేయాలి

**ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి**



పెద్దవంగర, జులై 7 (వుదయం ప్రతినిధి):రైతులు వరి సాగుకే పరిమితం కాకుండా పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తే స్థిరమైన ఆదాయం లభించడంతో పాటు వ్యవసాయం మరింత లాభదాయకంగా మారుతుందని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. మండలం చిట్యాల రైతు వేదికలో మండల వ్యవసాయాధికారి గుగులోత్ స్వామి నాయక్ అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. యూరియా వినియోగాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీని వినియోగించడం ద్వారా అధిక ప్రయోజనంతో పాటుగా భూమి సారం కాపాడుకోవచ్చునని చెప్పారు. వరి సాగుపై పూర్తిగా ఆధారపడకుండా పామాయిల్, ఉద్యాన పంటలు, పప్పుధాన్యాల సాగును విస్తరించడం ద్వారా ఏడాది పొడవునా స్థిరమైన ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.

రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నిధులను సకాలంలో విడుదల చేయడం, యూరియా పంపిణీని యాప్ ద్వారా పారదర్శకంగా నిర్వహించడం వంటి చర్యలను రైతులు స్వాగతిస్తున్నట్లు తెలిపారు. శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తే దిగుబడులు పెరగడంతో పాటు సాగు వ్యయం కూడా తగ్గుతుందని రైతులకు సూచించారు. కొరిపల్లి సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రంగు మురళి, బావోజీ తండా సర్పంచ్ జాటోత్ దేవా నాయక్, ఏఈఓ రాజు, రైతులు పాల్గొన్నారు.

### అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి

**మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు**

**కాళేశ్వరం సర్పంచ్ మోహన్ రెడ్డి**

మహాదేవపూర్ జులై 07 (వుదయం ప్రతినిధి) అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని అభివృద్ధిని చూసి కాలేశ్వరం గ్రామం నుండి భారీ సంఖ్యలో ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాళేశ్వరం గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి అన్నారు మంగళవారం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్లో మహాదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి,తోపాటు పాలకవర్గం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు 20 మందితో కలిసి మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి అని అన్నారు కాంగ్రెస్ పార్టీతోనే మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర దిక్సూచి, విద్యావంతుడు నిరంతరం రాష్ట్ర మరియు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని వారు అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం అందించి ఒక ఇంటి పెద్దకొడుకు లాగా సేవలందిస్తున్నాడని రోడ్లు ప్రభుత్వ హాస్పిటల్స్ మౌలిక సదుపాయాలు కల్పించి యువతకు ఉపాధి కల్పిస్తున్నారని తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు చేసే అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**చిట్యాల ఎస్సై-2 రాజన్ కుమార్**



చిట్యాల జులై 07 (వుదయం ప్రతినిధి)తల్లిదండ్రులు తమ పిల్లలకు కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని చిట్యాల ఎస్సై-2 రాజన్ కుమార్ అన్నారు మంగళవారం చిట్యాల మండలంలోని గ్రామాలలో యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా డ్రగ్స్ నిర్మూలనపై ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై-2 రాజన్ కుమార్ మాట్లాడుతూ ఎస్సై పోచంపల్లి సతీష్ ఆదేశాల మేరకు, చిట్యాల మండల పరిధిలోని గ్రామాలలో డ్రగ్స్ నిర్మూలన మరియు మాదకద్రవ్యాల వినియోగంపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు యువతకు భవిష్యత్తు ముఖ్యం అని నేటి యువత దేశానికి వెన్నెముక వంటివారని, వారు ఎలాంటి చెడు అలవాట్లకు, వ్యసనాలకు లోనవ్వకుండా సరైన మార్గంలో నడిచేలా తల్లిదండ్రులు, గ్రామాల పెద్దలు పర్యవేక్షించాలి అని పేర్కొన్నారు డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు, ప్రాణాపాయాల గురించి ప్రతి గ్రామంలోని రచ్చబండలపై, యువజన సంఘాల వేదికలపై విస్తృతంగా చర్చ జరపాలని అన్నారు మాదకద్రవ్యాల సరఫరా చేసినా, విక్రయించినా లేదా వినియోగించినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత మండలంగా చిట్యాలను మార్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ చేశారు.

## భారతీయ జనతా పార్టీ బిఎల్ఎ టు అభ్యర్థుల జాబితా అందజేత.



మధిర జూలై 7, వుదయం ప్రతినిధి: సమగ్ర ఓటర్ ప్రక్రియలో ఎస్ఐఆర్ భాగంగా భారతీయ జనతా పార్టీ మధిర మండల మరియు టౌన్ బిఎల్ఎ టు అభ్యర్థుల జాబితాను నేడు మధిర మండల తహసీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కి అందించడం జరిగింది.సమగ్ర ఓటర్ సర్వే సమర్థవంతంగా జరిగి అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొంది ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగం పొందే విధంగా ఈ సర్వే కి సహకరించే విధంగా పార్టీ ఆధ్వర్యంలో బిఎల్ఎ టు అభ్యర్థులను ఎంపిక చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ మదిర నియోజకవర్గ కన్వీనర్ రామిశెట్టి నాగేశ్వరరావు,బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి,మధిర టౌన్ అధ్యక్షులు శివరాజు సుమంత్,మండల నాయకులు మాదిరాజు సాయి, దుగ్గిదేవర మణికంఠతదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులు నాణ్యత తో పాటు నిర్దిష్ట గడువు లోపల పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర.



మధిర జూలై 7, వుదయం ప్రతినిధి: మధిర పట్టణంలో కొనసాగుతున్న రిటైనింగ్ వాల్, మహాప్రస్థానం అభివృద్ధి పనులు, అండర్ డ్రైనేజీ నిర్మాణం,అండర్‌గ్రౌండ్ కేబుల్ పనులను ఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర పరిశీలించారు. పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని,నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సామినేని సుజాత,మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్,డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రంగా శ్రీనివాసరావు,మున్సిపల్ కౌన్సిలర్లు,సంబంధిత అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి... సీఎం సహాయ నిధి....



ఈరోజు గూడూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలనలో భాగంగా మన ప్రియతమ నాయకులు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో మంజూరైన "సీఎం సహాయనిధి" రెండు చెక్కులను.. 1. బద్దం బాల్రెడ్డి గారికి 63,000/-, 2. కౌడే సుజాత 23,000/- రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్,ఉపసర్పంచ్ జానా సత్యనారాయణ, పెద్దలు గడ్డం బాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు పాలకూరి శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి, పాలకవర్గ సభ్యులు అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు, బింగి లావణ్య రమేష్, కాంగ్రెస్ పార్టీ పెద్దలు, వనం శ్రీశైలం గౌడ్, దొనకొండ శ్రీనివాస్, జేరిపోతుల బాలయ్య కుశంగల దశరథ,అంకర్ల అశోక్, ఈసారపు రవి గౌడ్, పాల్గొన్నారు..

## పోచంపల్లి మున్సిపాలిటీ



కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈ రోజు పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 57 మంది లబ్ధిదారులకు మొత్తం ?57,06,612/- విలువైన కళ్యాణ లక్ష్మి -- షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గారు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసాగా ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే గారు తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు సకాలంలో అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పోచంపల్లి పట్టణ, మండల, గ్రామాల పరిధిలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మన్యంబిడ్డలు నేటితరం ఏకలవ్యులుగా తయారుకావాలి

### చదువు మాత్రమే జీవితాలను మార్చే వజ్రాయుధం

### పల్లెల్లో అక్షరజ్యోతులు వెలిగిస్తున్న మహర్షి డా. కృష్ణ చైతన్య స్వామి



చర్ల, జూలై 7: (వుదయం ప్రతినిధి) మన్యం బిడ్డలకు కొండంత అండగా నిలుస్తూ మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్న మహాత్ముడు శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఈ పేరు మన్యం బిడ్డలకు ఎంతో సుపరిచితం ప్రతినిత్యం మన్యంలో అనేక ఆధ్యాత్మిక,సామాజిక,సేవా కార్యక్రమాలు చేస్తూ మన్యంలో ధార్మికచింతన వైపు అడుగులు వేస్తున్న మహర్షిగా ఎందరికో ఆదర్శం. నిజంగా కొడుకులు లేనివారు చైతన్య స్వామివారే మా ఇంటి పెద్దకొడుకు అని తలస్తూ ఏ కష్టం వచ్చినా మా స్వామి వస్తాడని ఎదురు చూస్తున్న పల్లెలు ఎన్నో రామయ్య రాకకై ఎదురు చూసిన శబరిలా ప్రతి సంవత్సరం పుస్తకాల బ్యాగ్ లు ఇచ్చే మా చైతన్యగురువుగారు ఎప్పుడు వస్తారా అని ఎదురు చూసే మన్యం బిడ్డలు ఎందరో.ప్రతి సంవత్సరం విద్యావికాసం పేరుతో వేలాది మంది విద్యార్థులకు బ్యాగ్ లు,నోట్ పుస్తకాలు,ఇతర స్టేషనరి సామాగ్రిని కిట్లు గా ఏర్పాటు చేసి గతకొన్ని సంవత్సరాలనుండి గిరిపుత్రులకు అందజేస్తూ మన్యంలో విద్యావెలుగులు నింపుతున్నారు ఈ సందర్బంగా డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే పేదరికం పోతుందని మన్యం బిడ్డలు గొప్పగొప్ప చదువులు చదివి వివిధ రంగాలలో దేశానికి సేవ చేసే శక్తులుగా ఎదగాలనిఅన్నారు అలానే పేద విద్యార్థులకు ప్రతినిత్యం శ్రీనృసింహ సేవా వాహిని సంస్థ వెన్నుదన్నుగా ఉంటుందని అందులో భాగంగానే చర్ల మండలంలో ఉన్న కుర్నపల్లి, బూరుగుపాడు, ఆర్ కొత్తగూడెం, చింతగుప్ప పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు విద్యా వికాసం కిట్లు అందజేయడం జరిగినదని తెలిపారు . ఉన్నత చదువులు చదువుతూ ఆర్థిక పరిస్థితి బాగోలేక మధ్యలోనే చదువులు ఆపేస్తున్న ఎంతో మంది పేద హరిజన, గిరిజన విద్యార్థులకు ప్రతి సంవత్సరం కొంత ప్రోత్సాహకంగా సహాయ సహకారాలు అందిస్తూ వారి విద్యావ్యాప్తికై సహకారం అందిస్తున్నామని ప్రతి పేద పిల్లవాడు ఒక విద్యా కుసుమంగా తయారై లోకానికి సేవ చేయాలని అన్నారు.గతంలో ఇదే ప్రాంతంలో చిరిగిన సంచులల్లో పుస్తకాలు పెట్టుకొని పాఠశాలకు వెళ్ళడానికి వర్షాకాలంలో పిల్లలు ఇబ్బంది పడుతున్నారని రెక్కాడితే డొక్కాడని నిరుపేద బిడ్డలు ఎన్నో అవస్థలుపడుతున్నారని భక్తులు ద్వారా సమాచారం తెలుసుకొని నాడు చలించి తీసుకున్న నిర్ణయమే నేడు వేలాదిమంది విద్యార్థులకు అండ దండలు గా నిలిచిందని గుర్తుచేశారు మున్ముందు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రతి మారుమూల పల్లెల్లో ఈ విద్యా వికాసం కిట్లు సంస్థ ఆధ్వర్యంలో అందజేయనున్నామని దేవుడు ఈ జన్మను ఇచ్చింది లోకానికి సేవ చేయడానికేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి,పాఠశాలల సిబ్బంది, ఆర్ కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, కూరపాటి వీర్రాజు, గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల సందేహాల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు!

### ఓటరు జాబితా పరిశీలన, ఫారమ్‌ల భర్తీపై నివృత్తి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా 7; వుదయం ప్రతినిధి సూర్యాపేట జిల్లాలో ఎస్ఐఆర్--2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా ప్రజలకు ఎదురయ్యే సందేహాలను తీర్చేందుకు, ఎన్యుమరేషన్ ఫారమ్ నింపే విధానంపై అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టరేట్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేశారు. 2002 ఓటరు జాబితాలో వివరాల పరిశీలనతో పాటు ఇతర సాంకేతిక ఇబ్బందుల పరిష్కారానికి ఈ కేంద్రం నిరంతరం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ తెలిపారు. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు లేదా ఎస్ఐఆర్ ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉంటే ఈ క్రింది నంబర్లకు ఫోన్ చేయాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం సూచించింది.

కలెక్టరేట్ ఆఫీస్ హెల్ప్‌డెస్క్: 6281492368 బి. భరత్ (డి.టి. ఎలక్షన్): 9573085943 కె. రణదీప్ (ఐటీ సపోర్ట్): 9059170790 వివరాలు ధృవీకరించుకోవాలి.. జిల్లాలోని ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా 2002 ఓటరు జాబితాలో తమ వివరాలు ఎలా ఉన్నాయో చూసుకోవాలని, ఎన్యుమరేషన్ ఫారమ్‌లను తప్పులు లేకుండా నింపేందుకు హెల్ప్‌డెస్క్ సిబ్బంది సహకారం తీసుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా ఎన్నికల యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

# అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### ఎస్టీ లకు ఉచిత ప్రవేశాలు

### ఈసారి నుండి సైన్స్ ప్రాక్టికల్స్ స్టడీ సెంటర్ లోనే

### భువనగిరి కో- ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరిధిలోని భువనగిరి శ్రీ లక్ష్మీనర్సింహ్మాస్వామి డిగ్రీ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరంలో బీఎ, బీకమ్, మరియు బీఎస్సీ (దీ.పా, దీ.జశీఎ ఉ దీ.పా) కోర్సులలో అడ్మిషన్లు పొందుటకు ఆగస్టు నెల 7వ తేదీ వరకు అవకాశం ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి స్టడీ సెంటర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సైన్స్ ప్రాక్టికల్స్ స్టడీ సెంటర్ లోనే నిర్వహిస్తారని ఆయన అన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ విద్యాభ్యాసం, అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను పొందుటకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో ఉద్యోగం చేస్తూ, చదువును మధ్యలో ఆపేసిన వారు, గృహిణులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఈ విద్యా సంవత్సరం నుండి ఎస్టీలకు (గిరిజనులకు) ఉచితంగా డిగ్రీ ప్రవేశ సౌకర్యం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని ఎస్టీ లు వినియోగించుకోవాలని కోరారు. అన్ని ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల కొరకు ఈ యూనివర్సిటీ ఆయన అన్నారు. అలాగే డిగ్రీ చదువుతున్న సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క ట్యూషన్ ఫీజు చెల్లించడానికి కూడా ఆగస్టు 7 వ తేదీ వరకు చివరి అవకాశం ఉందని, మరింత సమాచారం కొరకు స్టడీ సెంటర్ జాక్ట్ బొజ్జ బాలయ్య, సెల్ 90005 90545 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఓయూ కెమిస్ట్రీ విభాగంలో కే కృష్ణ వేణికి డాక్టరేట్

ఖమ్మం జూలై 7 (వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా, వేంసూరు మండలం, కందుకూరు చెందిన ఒగ్గు కిరణ్ కుమార్ రెడ్డి భార్య డాక్టర్ కె . కృష్ణవేణి ఉస్మానియా యూనివర్సిటీ లో కెమిస్ట్రీ సబ్జెక్టు నందు 24-06-2026 నాడు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ( పీహెచ్డీ ) సాధించారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ 27-06-2026 నాడు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి డాక్టరేట్ సాధించడం పట్ల కందుకూరు సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు .

# మధిర డిగ్రీ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, అవగాహన సదస్సు.




మధిర, జూలై 7, వుదయం ప్రతినిధి: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. రవీంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు చట్టాలు, తమ హక్కులు, విధులపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ర్యాగింగ్, మాదకద్రవ్యాల వంటి సామాజిక దురాచారాలకు దూరంగా ఉండి, మహిళల పట్ల గౌరవభావంతో వ్యవహరించాలని తెలిపారు. ర్యాగింగ్ రహిత, మాదకద్రవ్యాల రహిత, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని నెలకొల్పడంలో ప్రతి విద్యార్థి బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలనిపిలుపునిచ్చారు.అనంతరం యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్లు డా. ఎస్. ఇందిర, డా. పి. సుజాత ఆయా అంశాలకు సంబంధించిన చట్టాలు, విద్యార్థుల హక్కులు, బాధ్యతలు, ఫిర్యాదు వ్యవస్థ, శిక్షలు, నివారణ చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులు ర్యాగింగ్, మాదకద్రవ్యాలు,మహిళలపై వేధింపులకు సంబంధించి ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే కళాశాల అధికారులకు లేదా సంబంధిత కమిటీలకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ప్రథమ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జండా ఆవిష్కరించి మాట్లాడుతూ గౌరవ శ్రీ చిలకమర్ గణేష్ మాదిగ రాష్ట్ర కన్వీనర్ మాట్లాడుతూ మాదిగలు నాలుగు శతాబ్దాల నుండి పోరాటం చేసి సాధించుకున్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదములు తెలియజేస్తూ ఆ తీర్పును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి గారు అసెంబ్లీ సమావేశంలో వర్గీకరణ ప్రకారం మాదిగ మాదిగ ఉపకులాలకు ఎస్సీ కులాల్లో ఉన్నటువంటి జనాభా నిష్పత్తి ప్రకారం సంక్షేమ పథకాలు ఏర్పాటు చేయాలి ఏర్పాటు చేయాలి మరియు ఉద్యోగ నియమకాల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల కుటుంబాలను మొదటి అవకాశాలు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అందుకు ఈ రాష్ట్రంలో అన్ని కులాల కంటే కేవలం ఒక మాదిగ కులం అత్యధిక సంఖ్యలో ఉన్నందున భారత రాజ్యాంగం ప్రకారం 15% రిజర్వేశాన్ని పెంచాలని మరియు మాదిగ ఉద్యమకారులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కమిటీ సభ్యులు బొడ్డు నర్సింగరావు మాదిగ, సురుపంగా సుగుణ మాదిగ, మరియు జిల్లా కమిటీ సభ్యులు కొండాపురం శ్రీనివాస్ మాదిగ, గంగారం స్వామి మాదిగ, బుచ్చాల వెంకటేష్ మాదిగ, సిలువేరు జంగమ్మ, ప్రమీల, మంగమ్మ, బాలమణి, భార్గవి, శ్రీశైలం, తదితరులు పాల్గొని ఘనంగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది

# చండూరులో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చండూరు, జూలై 7 (వుదయం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకం కింద మంజూరైన ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్కులను మంగళవారం చండూరు తహసీల్దార్ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమాకాంత్ శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీటీ సరిత, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ్ , కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రసన్న, మురళీకృష్ణ, మణికాంత్‌తో పాటు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




చిలుకూరు, జులై 07:( వుదయం ) ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను, చిలుకూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో రాష్ట్ర నాయకులు వద్దేపల్లి కోటేష్ మాదిగ, జెండాను ఎగరవేసి కేక్ కట్ చేశారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తీర్ణతలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. 32 సంవత్సరాల సుదీర్ఘ వర్గీకరణ పోరాటంలో అలుపెరగని ఉద్యమాలు చేస్తూ ఏబిసిడి వర్గీకరణ సాధించుట కొరకు ఎంతోమంది మాదిగ బిడ్డలు వాళ్ళ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వర్గీకరణ కోసం ప్రాణాలను విడిచారని, జాతి ఎదుర్కొంటున్న అవమానాలను అన్యాయాలు వివక్షను మూడు దశాబ్దాల క్రితమే గుర్తించి వాటి నిర్మూలన కోసం తన జీవితాన్ని అంకితం చేస్తూ, మందకృష్ణ మాదిగ స్థాపించిన ఈ మాదిగ దండోరా నేటికీ 31, సంవత్సరాలు పూర్తి చేసుకుని 32, సంవత్సరంలో అడుగుపెట్టిందని, మందకృష్ణ మాదిగ చేసే ప్రతి ఉద్యమంలోనూ ఒకే వర్గానికి పరిమితం కాకుండా సబ్బండ వర్గాలకు న్యాయం కోసం నిరంతరం పోరాడుతూ ముందుకు తీసుకుపోతున్నారని, ఎన్ని అవమానాలు ఎదురైనా ఎన్ని అవరోధాలు వచ్చిన చెక్కుచెదరకుండా ఉద్యమాన్ని నడిపిస్తూ అనుకున్న లక్ష్యం సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, ఎంతోమంది జాతి బిడ్డల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న ఏబిసిడి వర్గీకరణ ఫలాలు జాతిలోని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని లక్ష్యంతోని మందకృష్ణ మాదిగ ముందుకు పోతున్నారని, చదువుకునే విద్యార్థులు వారి యొక్క లక్ష్యాలతో ముందుకు వెళ్లాలని ఏబిసిడి వర్గీకరణ తో ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలుకూరు మండల ఇన్చార్జ్ కొండపల్లి ఆంజనేయులు మాదిగ, చిలుకూరు మండల అధ్యక్షులు మల్లెపంగు సూరిబాబు మాదిగ, జిల్లా నాయకులు సిద్దెల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపాటి రంజిత్ మాదిగ, ఎం జె ఎఫ్ మాజీ అధ్యక్షులు కాంపాటి గురవయ్య, కందుకూరి కృష్ణమూర్తి, నూక పొంగు వీరబాబు, 13వ వార్డు మెంబర్ కందుకూరి స్వప్న నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు కందుకూరి రాకేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిద్దెల ప్రభాకర్, మల్లెపంగు శోభన్, కందుకూరి సైదులు, శివ,తదితరులు పాల్గొన్నారు,

## కాపుగల్లు విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన



కోదాడ జూలై 7(వుదయం) సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, కోదాడ రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాపుగల్లు పి యం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "పోలీస్ ప్రజా భరోసా" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల దుష్పరిణామాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, షీ టీమ్స్ సేవలపై పోలీస్ కళా బృందం ద్వారా అవగాహన కల్పించారు. ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, బ్యాంకు ఖాతా, ఏటీఎం, ఓటీపీ వివరాలను ఎవరికీ చెప్పవద్దని సూచించారు. అనుమానాస్పద లింక్‌లపై క్లిక్ చేయవద్దని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు, బాలికలపై వేధింపులు జరిగితే 100 లేదా కోదాడ షీ టీం నంబర్ 8712686056కు సమాచారం ఇవ్వాలని కోరారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు, ప్రధానోపాధ్యాయులు రామారావు, గ్రామ పోలీసు అధికారి అల్వాల సతీష్, చైల్డ్ ప్రొటెక్షన్ కోఆర్డినేటర్ జ్యోతి, పోలీస్ కళా బృందం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూలై 7 – దళిత ఉద్యమ చరిత్రకు పుట్టినరోజు

మంద కృష్ణ మాదిగకు శుభాకాంక్షలు
తెలంగాణ దళిత క్రైస్తవ నాయకుడు బిషప్ దుర్గం ప్రభాకర్



సూర్యాపేట జిల్లా జులై 7; వుదయం ప్రతినిధి ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డా. మంద కృష్ణ మాదిగ కు తెలంగాణ దళిత క్రైస్తవ నాయకులు మంగళవారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ జూలై 7, 1965న యల్లయ్యగా జన్మించిన మంద కృష్ణ మాదిగ అణగారిన మాదిగ సమాజం యొక్క హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. 1980లలో కుల వ్యతిరేక కార్యకర్తగా ఉండి, 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి – ఎమ్మార్పీఎస్ ను స్థాపించారు. కుల వివక్ష, పిల్లల ఆరోగ్యం, ఉచిత గుండె ఆపరేషన్లు, వికలాంగుల హక్కుల కోసం ఆయన ఉద్యమం చేశారని తెలిపారు. కరంచేడు(1985) మరియు చుండూరు(1991) మారణకాండల తర్వాత బలం పుంజుకున్న విస్తృత దళిత ఉద్యమానికి ఆయన నాయకత్వం వహించారన్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ లో చింతాడ ఆనంద్ విషయంలో దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లను ఎత్తివేయడంపై దేశవ్యాప్తంగా దళితులకు జరుగుతున్న అన్యాయంపై ప్రస్తుతం దళిత క్రైస్తవ ఉద్యమానికి ఊపిరి పోసిన వ్యక్తి డా.పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అని బిషప్ దుర్గం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఇరుగు సంసోన్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు తమ పిల్లల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### చిట్యాల ఎస్సై–2 రాజన్ కుమార్



చిట్యాల జులై 07 (వుదయం ప్రతినిధి) తల్లిదండ్రులు తమ పిల్లలకు కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని చిట్యాల ఎస్సై–2 రాజన్ కుమార్ అన్నారు మంగళవారం చిట్యాల మండలంలోని గ్రామాలలో యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా డ్రగ్స్ నిర్మూలనపై ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్సై–2 రాజన్ మహమ్మారిని అంతమొందించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు యువతకు భవిష్యత్తు ముఖ్యం అని నేటి యువత దేశానికి వెన్నెముక వంటివారని, వారు ఎలాంటి చెడు అలవాట్లకు, వ్యసనాలకు లోనవ్వకుండా సరైన మార్గంలో నడిచేలా తల్లిదండ్రులు, గ్రామాల పెద్దలు పర్యవేక్షించాలి అని పేర్కొన్నారు డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు, ప్రాణాపాయాల గురించి ప్రతి గ్రామంలోని రచ్చబండలపై, యువజన సంఘాల వేదికలపై విస్తృతంగా చర్చ జరపాలని అన్నారు మాదకద్రవ్యాల సరఫరా చేసినా, విక్రయించినా లేదా వినియోగించినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత మండలంగా చిట్యాలను మార్చడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ చేశారు.

# ఆర్యవైశ్య సంఘ బలోపేతానికి కృషి చేస్తా

### ఉపాధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన చల్లా లక్ష్మీప్రసాద్



సూర్యాపేట జులై 7; వుదయం ప్రతినిధి సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులుగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి చల్లా లక్ష్మీప్రసాద్ నియమితులయ్యారు. మంగళవారం సంఘ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు చేతుల మీదుగా చల్లా లక్ష్మీప్రసాద్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో ఆర్యవైశ్య సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు నాయకత్వంలో అందరితో సమన్వయంతో కలిసి పని చేస్తామని చెప్పారు. పేద ఆర్యవైశ్య కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఉప్పల శ్రవణ్ కుమార్, మిట్టపల్లి రమేష్, కర్నాటి సురేందర్, సోమా వెంకటేశ్వర్లు, సోమా ప్రవీణ్ కుమార్, షీలా శంకర్, తల్లాడ రాము, తోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్



చిలుకూరు జూలై 07:( వుదయం ) పద్మశ్రీ పురస్కార గ్రహీత, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగని హైదరాబాద్‌లోని వారి నివాసంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు మంగళవారం చిలుకూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా గిద్దె రాజేష్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, సమాన హక్కులు, అణగారిన వర్గాల సాధికారత కోసం పద్మశ్రీ మందకృష్ణ మాది దశాబ్దాలుగా అలుపెరగని ఉద్యమాన్ని కొనసాగిస్తూ లక్షలాది మంది బడుగు, బలహీన వర్గాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. వెనుకబడిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన నిరంతర పోరాటం భారత సామాజిక ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ, సమాన అవకాశాల కల్పన, రాజ్యాంగబద్ధ హక్కుల సాధన కోసం భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి చేపడుతున్న ఉద్యమాలకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశీస్సులు, మార్గదర్శకత్వం, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని కోరుకుంటున్నట్లు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలిపారు.

## నూతన ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డిని సన్మానించిన బి ఆర్ టి యు నాయకులు

### యూనిఫాం, లైసెన్స్, కోడ్ తప్పనిసరి

### నిబంధనలు ఉల్లంఘిస్తే 1500 వరకు జరిమానా: ట్రాఫిక్ ఎస్ఐ




సూర్యాపేట జులై 7; వుదయం ప్రతినిధి సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐగా నూతనంగా నియమితులైన యాదవేందర్ రెడ్డి ని మంగళవారం బి ఆర్ టి యు జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలబొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ యూనిఫాం ధరించాలని, ఇూ= కోడ్ తీసుకోవాలని, లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వెయ్యి నుండి 1500 రూపాయల వరకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు కుర్రి సైదులు, పట్టణ అధ్యక్షులు చింతకాయల వెంకన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె అహ్మద్, ఉపాధ్యక్షులు గుండె వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమళ్ళ లింగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి పి.శ్రీను ముదిరాజ్, సహాయ కార్యదర్శి నాశనబోయిన వెంకన్న, పడిశాల శేఖర్, సుందరయ్యనగర్ అడ్డా నాయకులు ఉపేందర్, చింతల వెంకయ్య, మన్నె వీరస్వామి, లింగమల్లు, నాని, సంతోష్, ఎస్.కె మహమ్మద్, నాగరాజు, పోస్టాఫీస్ అడ్డా వీరయ్య, మాంగల్య అడ్డా వెంకన్న, పాండు, రఫీ, రాజు, మల్లయ్య, బత్తుల మట్టయ్య, రావర్తి రాజు, భీమనబోయిన వీరబాబు, రుద్ర నరసింహ, మల్లేష్, డి వెంకన్న, డీమార్ట్ అడ్డా రాజ్ కుమార్, సైదులు, జమ్మిగడ్డ ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలకు షో కాజు నోటీసు






మహాదేవపూర్ జులై 07(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలో పలు ఎరువుల దుకాణాలకు షోకాజు నోటీసులు జారీ చేసినట్లు మహదేవపూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పాల్ తెలిపారు మంగళవారం మండలంలోని పలు గ్రామాలలోని ఎరువుల దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు దానిలో భాగంగా సూరారం రాపల్లికోట గ్రామాలలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది అన్నారు యూరియా ను అధిక ధరలకు అమ్ముతు, స్టాక్ రిజిస్టర్స్ బిల్ బుక్స్ కూడా సరిగ్గా మెయింటైన్ చేయకుండా, రైతులకు బిల్లులు ఇవ్వని కారణంతో సూరారం సాయి ఫర్టిలైజర్స్ 2,39,000 విలువ చేసే సరుకుకు మరియు రాపల్లి కోటలోని డిసీఎంఎస్ షాప్ లో సుమారు 1,47,000 విలువ చేసే సరుకులకు స్టాఫ్ సెల్ ఇవ్వడం జరిగిందని తెలిపారు ఎలాంటి క్రయవిక్రయాలు జరుపకూడదని స్టాప్ సేల్స్ ఇవ్వడం జరిగిందని దీనికి సంబంధించి సంజాయిషీ కోరుతూ షో కాజు నోటీసు జారీ చేయడం జరిగిందని వెల్లడించారు సూరారం లోని వినాయక ఫర్టిలైజర్, కూడా తనిఖీ చేసి లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శ్రీజ మహదేవపూర్ వ్యవసాయ విస్తరణ అధికారులు రచన, ధర్మేందర్ ,రైతులు పాల్గొన్నారు

## జిల్లాలో యూరియా కొరత లేదు.. రైతులు ఆందోళన చెందవద్దు... జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



ఖమ్మం వుదయం బ్యూరోమధిర, జూలై –07 జిల్లాలోని అన్ని సహకార సంఘాల గోడౌన్లు, ఎరువుల విక్రయ కేంద్రాల్లో రైతులకు అవసరమైన మేరకు యూరియా, ఇతర ఎరువుల నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. మంగళవారం మధిర నియోజకవర్గంలోని దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఎరువుల గోడౌన్, విక్రయ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్లలో ఉన్న యూరియా, డీఏపీ, ఇతర ఎరువుల నిల్వలను పరిశీలించి, స్టాక్ రిజిస్టర్లలో నమోదైన వివరాలతో సరిపోల్చి తనిఖీ చేశారు. ఇప్పటివరకు వచ్చిన ఎరువుల పరిమాణం, రైతులకు పంపిణీ చేసిన బస్తాల సంఖ్య, ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలు, రానున్న సరఫరాల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, వానాకాలం సాగుకు అవసరమైన ఎరువుల నిల్వలు జిల్లాలో సమృద్ధిగా ఉన్నాయని, ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో సరఫరా వ్యవస్థను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్ విధానం పారదర్శకమైన ఎరువుల పంపిణీకి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. జిల్లాతో పాటు మండలాల వారీగా యూరియా నిల్వల వివరాలు కూడా యాప్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. నానో యూరియా వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, ప్రయోగాత్మకంగా కొంత విస్తీర్ణంలో ఉపయోగించి ఫలితాలను పరిశీలించాలని సూచించారు.

వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంట అవసరానికి తగిన మోతాదులోనే ఎరువులు, క్రిమిసంహారక మందులు వినియోగించాలని రైతులను కలెక్టర్ కోరారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆర్డీవో ఖమ్మం శ్రీనివాస్, మధిర తహసీల్దార్ రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణ ఆధిపత్యానికి కౌంట్‌డౌన్ మొదలైంది

### భువనగిరి సభతో కొత్త రాజకీయ పోరాటానికి నాంది: రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్




సూర్యాపేట జులై 7; వుదయం ప్రతినిధి భువనగిరిలో ఇటీవల నిర్వహించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ "రాజ్యాధికార సమరభేరి" సభ బడుగు, బలహీన వర్గాల సమాజానికి కొత్త దిశను చూపిందని, ఆ సభ ద్వారా పార్టీ భవిష్యత్ కార్యాచరణను స్పష్టంగా ప్రకటించిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. మంగళవారం సూర్యాపేటలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాల క్రితం ప్రజా చర్చ నుంచి దూరమైన భూ సమస్యను పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న మళ్లీ ప్రజల ముందుకు తీసుకువచ్చి రాజకీయ ఎజెండాగా మార్చారని పేర్కొన్నారు. భూములను ఆక్రమించి, వాటి ద్వారా సంపదను కూడబెట్టిన ఆధిపత్య వర్గాలు ఆర్థిక, రాజకీయ అధికారాన్ని తమ చేతుల్లో కేంద్రీకరించుకున్నాయని ఆయన విమర్శించారు. "భూమి అనేది కేవలం ఆస్తి మాత్రమే కాదు, సామాజిక ఆధిపత్యానికి మూలాధారం'' అని జానయ్య యాదవ్ అన్నారు. అక్రమంగా కూడబెట్టిన భూములను గుర్తించి భూమిలేని పేదలకు పంపిణీ చేయాలనే లక్ష్యంతోనే తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఈ అంశాన్నే భువనగిరి సభ ప్రజల ముందు స్పష్టంగా ఉంచిందన్నారు. భువనగిరి సభతో రాష్ట్రంలో కొనసాగుతున్న అగ్రవర్ణ ఆధిపత్య రాజకీయాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ఆయన వ్యాఖ్యానించారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, జనాభాకు తగిన రాజకీయ వాటా సాధించే దిశగా ప్రజలను చైతన్యపరచాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. యువత, కార్యకర్తలు గ్రామగ్రామాన భువనగిరి సభ సందేశాన్ని తీసుకెళ్లి ప్రజల్లో విస్తృత చర్చకు దారితీయాలని, సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. తీన్మార్ మల్లన్న నాయకత్వంలో సామాజిక న్యాయం ఆధారంగా తెలంగాణ నిర్మాణం సాధ్యమవుతుందని, భువనగిరి సభ ఆ లక్ష్యానికి నాంది పలికిందని వట్టే జానయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొన్నెం మంజుల గౌడ్, పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు, ఆత్మకూర్ మండల అధ్యక్షులు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఆవుల అంజయ్య, వర్రె కవిత, యువజన నాయకులు కోలా కరుణాకర్, ఆరూరి రమేష్, భారీ భాయ్, బొమ్మగాని సైదులు, లింగాల సైదులు, వెంకటేష్, విజయ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలి అధికారులకు తహసిల్దార్ సురేందర్ కీలక ఆదేశాలు



శంకర్‌పల్లి, జూలై 07 (వుదయం) రంగారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాలను ఎలాంటి లోపాలు లేకుండా, పారదర్శకంగా నిర్వహించేందుకు శంకర్‌పల్లి తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి అధికారులు, బీఎల్ఓ సూపర్వైజర్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు.సమావేశానికి ఏఈఆర్ఓ, తహసిల్దార్ సురేందర్ అధ్యక్షత వహించి, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రతి అధికారి కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దశను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ సురేందర్ మాట్లాడుతూ, ఓటర్ల గరిష్ట భాగస్వామ్యాన్ని సాధించేందుకు ప్రతి గ్రామంలో ప్రతిరోజూ ప్రత్యేక మేళాలు ఆదేశించారు.గ్రామ ప్రజలకు ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులపై పూర్తి అవగాహన కల్పించాలని, ప్రతి అర్హుడైన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.గ్రామస్థాయిలో అందుబాటులో ఉన్న అన్ని శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది ఎన్నికల కార్యక్రమాల్లో భాగస్వాములై ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని కోరారు.ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాలు ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైనవని పేర్కొన్న ఆయన, ప్రతి బీఎల్ఓ తమ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తేనే కార్యక్రమం విజయవంతమవుతుందని పేర్కొంటూ, ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతి ఆదేశాన్ని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించే వారిపై అవసరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.సమావేశంలో మండల పరిధిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అధికారులకు కార్యాచరణ ప్రణాళికను వివరించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించడంతో పాటు ప్రతి గ్రామంలో ప్రత్యేక మేళాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తహసిల్దార్ సురేందర్ ఆదేశించారు.సమావేశంలో ఎంపీవో గిరిరాజు, ఏపీవో నాగభూషణం, బీఎల్ఓ సూపర్వైజర్లు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొని కార్యక్రమ నిర్వహణపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు అందించాలి.

**-జిల్లా అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలి.**

**-దిశ కమిటీ చైర్మన్, పార్లమెంటు సభ్యుడు పోరిక బలరామ్ నాయక్.**

**-అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి, అధికారులు నిబద్ధతతో పనిచేయాలి.**

**-ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్.**

**-నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ప్రత్యేక చర్యలు.**

**-జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.**



మహబూబాబాద్,వుదయం జిల్లా ప్రతినిధి, జులై 7.మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో దిశ కమిటీ సమావేశంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరావ్ నాయక్, అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్లు రెవెన్యూ కె.అనిల్ కుమార్,(ఇంచార్జ) స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, దిశ కమిటీ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా లిదిశ కమిటీ చైర్మన్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందించడం కోసం అధికారులు పనిచేయాలని సూచించారు.అనంతరం వ్యవసాయం, హౌసింగ్, వైద్య ఆరోగ్య, సంక్షేమం,

యూరియా కొరత లేకుండా, బుకింగ్ ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ప్రతీ కేంద్రం వద్ద ఒక వాలెంటీర్ ను నియామకం చేస్తున్నామని, గడ్డి మందు వాడకం వలన వ్యాధులు వస్తున్నాయని, అలాగే (ప్యారకర్పస్ గడ్డి మందు) ను బ్యాన్ చేయడం జరిగిందన్నారు, సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని, రైతులకు పంట మార్పిడి విధానంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

అన్నారు.అంగన్వాడి కేంద్రాలలో చదువుతున్న పిల్లల పౌష్టికాహారం అందించాలని, పాత, నూతన భవనాలు స్థితిగతులను పరిశీలించాలని, పక్కా ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు, రైల్వే లైన్లో వెంబడి అవసరం ఉన్నచోట అండర్ పాసులు, ఆర్వోబిలు నిర్మాణం కోసం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తెలియపరచాలన్నారు, కేంద్రం నుండి వచ్చే నిధుల సమీకరణ కోసం ముఖ్యమంత్రి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగుతుందని జిల్లా అభివృద్ధి కోసం అధికారులు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు.ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ

ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ వాటిపై అవగాహన కల్పించడం కోసం అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు,

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కొత్త చట్టం ప్రకారం జిల్లాలో షెడ్యూల్ ప్రకారం పథకాలను అమలు చేయాలని, ఇరిగేషన్ పరిధిలో ఉన్నటువంటి పెండింగ్ పనులను మైనర్ రిపేరు పనులను త్వరగా పూర్తి చేయాలని వర్షాకాలం నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు, విద్యాశాఖ సంబంధించి పిల్లలకు నాణ్యమైన రుచికరమైన డైట్ మెనూ అమలు చేయాలని గతంలో మాదిరిగానే జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని, మైనింగ్ విభాగానికి సంబంధించి నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని సూచించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు ప్రై మినిస్టర్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీం, పీఎం ఎఫ్ఎంఈ, డిస్టిక్ ఇండస్ట్రియల్ సెంటర్ స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ పథకాన్ని అమలు చేయడం కోసం క్షేత్రస్థాయిలో ప్రణాళికల రూపొందించాలని అన్నారు. విద్యుత్ శాఖ ద్వారా జిల్లాలో పాత వంగిపోయిన రైట్ విద్యుత్ లైన్లను సరిచేయాలని, తగినంత సిబ్బందిని సమకూర్చుకోవాలన్నారు, రోడ్లు భవనాల శాఖ, పోలీస్ శాఖ సమన్వయంతో పనిచేయాలని ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి తగు చర్యలు నిమిత్తం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు,

నేషనల్ హైవే, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ల ద్వారా జిల్లాలోని కొనసాగుతున్న రోడ్లు పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

-జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో నిబద్ధతతో పనిచేయడం జరుగుతుందని, యూరియా ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నానో యూరియా వాడకం పై స్వయం సహాయక బృందాల చేత డ్రోన్ ఏర్పాట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పంట మార్పిడి విధానం, పై రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని, క్లస్టర్ల వారీగా విభజించి ఆయిల్ ఫామ్, ఇతర వాణిజ్య పంటలు, పండ్ల పంటలు, రైతులకు అధిక లాభాలు చేకూరే పంటల వైపు మొగ్గు చూపే విధంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులకు సూచనలు జారీ చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సభ్యులు అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వకంగా సమగ్ర నివేదిక తమకు సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, అన్ని ఎజెండా అంశాలకు సంబంధించి మినిట్స్ ప్రకారం క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకొని ముందుకు సాగుతామని పార్లమెంటు సభ్యులు, ప్రభుత్వ విప్ లకు వివరించారు.ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్, దిశ కమిటీ సభ్యులు లాలునాయక్, కిషన్ రాజపుత్, బాబురావు,ఎం.గీతరెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్లు మహబూబాబాద్ గుగులోతు జ్యోతి, డోర్నకల్ రాజకుమారి, కేసముద్రం బానోతు సునీత, మరిపెడ ప్రగతీ రెడ్డి, అన్ని విభాగాల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం




?చిట్యాల, జూలై 07 (వుదయం ప్రతినిధి)చిట్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న పోలీస్ సిబ్బందికి మంగళవారం స్టేషన్ ఆవరణలో ఘనంగా వీడ్కోలు మరియు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. చిట్యాల సబ్ ఇన్స్పెక్టర్, పోచంపల్లి సతీష్ ఎస్ఐ-2 రాజన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఏఎస్ఐ మధుసూదన్, కానిస్టేబుల్ అస్లాం జానీ, మహిళా కానిస్టేబుళ్లు మమత తోపాటు లలితలను తోటి సిబ్బంది శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ పోచంపల్లి సతీష్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో బదిలీలు అనేవి సర్వీసులో అత్యంత సహజమైన ప్రక్రియ అని పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న సిబ్బంది చిట్యాల పోలీస్ స్టేషన్ లో ఎంత కాలం పనిచేసినా, వారు అందించిన సేవలు, శాంతిభద్రతల పరిరక్షణలో వారు చూపిన ప్రతిభ వారి ఉత్తమ సర్వీసు ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని కొనియాడారు. విధి నిర్వహణలో వారు చూపిన అంకితభావం అభినందనీయమన్నారు. కొత్త ప్రాంతాల్లో కూడా ఇదే రకమైన ప్రతిభ కనబరిచి, శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

?ఈ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు సురేందర్, రామకృష్ణ, కానిస్టేబుళ్లు రంజిత్, లాల్ సింగ్, క్రాంతి, సందీప్, నాగరాజు, రాజు లతో పాటు మహిళా కానిస్టేబుళ్లు నాగమణి, మమత, శ్రావణి, స్వాతి తదితరులు పాల్గొని బదిలీపై వెళ్తున్న తమ తోటి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే దొంతి ని కలిసిన సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్. డైరెక్టర్ లు



చెన్నారావుపేట జూలై. 7 ( వుదయం న్యూస్ ప్రతినిధి)చెన్నరావుపేట మండలం లో ఎమ్మెల్యే దొంతి ని ఈ రోజు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సొసైటీ చైర్మెన్ భూక్య గోపాల్ నాయక్ సొసైటీ డైరెక్టర్ లు కలిసి పుష్ప గుచ్చమ్ ఇచ్చి శాలువతో సన్మానించి ఆశీస్సులు అందుకున్నారు..ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ నా పై నమ్మకంతో పదవి ఇచ్చిన ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈకార్యక్రమంలో డైరెక్టర్లు కేతిడి వీరా రెడ్డి ఆవుల రాములు జున్నుతుల మహేందర్ రెడ్డి చిప్ప లక్ష్మణ్ బిళ్ళ ఇంద్రారెడ్డి ననుమాస వీరా స్వామి టిక్క రాజు వట్టే స్వరూప కందిక విజయ భూస నర్సింహ రావులు బాణోత్ రఘు లు మండల కమిటీ నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## డివిజన్ అధ్యక్షుడికి గజ మాలతో సన్మానం




హాసన్ పర్తి జూలై07 (వుదయం ప్రతినిధి): జీడబ్ల్యూఎంసీ 1వ డివిజన్ లోని ముచ్చర్ల గ్రామం గౌడ సంఘం మరియు పరపతి సంఘం ఆధ్వర్యంలో ఇటీవల 1వ డివిజన్ అధ్యక్షునిగా నియామకమైన చిర్ర రాము గౌడ్ ను గజ మాల మరియు శాలువా తో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం బాద్యులు మాట్లాడుతూ.., డివిజన్ అధ్యక్షునిగా చిర్ర రాము గౌడ్ ను నియమించినందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహకారంతో సంఘం యొక్క అభివృద్ధి కి తొడ్పాటు అందించాలని కోరారు. అదే విదంగా చిర్ర రాము గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో కాంగ్రెస్ పార్టీ 1వ డివిజన్ అధ్యక్షునిగా బాద్యతాయుతంగా నడిచి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో గౌడ సంఘంతో పాటు అన్ని కులాల కు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను చేరవేసేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే గౌడ కులంలో పుట్టినందుకు గర్విస్తూ.. ఇతర కులాల వారిని గౌరవిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు చిర్ర నాగరాజు, పెద్దలు చిర్ర సోమయ్య, గండయ్య, సత్యం, సంపత్, రమేష్, రాజు, అశోక్, నరేష్ మరియు గౌడ పరపతి సంఘం అధ్యక్షులు మదూరి మనోహర్, చిర్ర రాజు, శేషాచలం, చిరంజీవి, రాజేష్ తాబేటీ రమేష్, విక్రమ్,అరెల్లి సతీష్,చిర్ర బుచ్చిరాజశీ, కునూరు గణేష్, బొమ్మెర వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## పలిమెల గ్రామంలో పోలీసుల విస్తృత కార్డన్ అండ్ సెర్చ్



పలిమెల, జూలై 07 (వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల గ్రామంలో అక్రమ కార్యకలాపాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ లక్ష్యంగా మంగళవారం తెల్లవారుజామున పలిమెల పోలీసులు విస్తృత స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.కాటారం డీఎస్పీ సూర్యనారాయణ ఆదేశాల మేరకు పలిమెల ఎస్హెచ్ఓ టి. సాయి శశాంక్ ఆధ్వర్యంలో, మహదేవ్పూర్ ఎస్ఐ శ్రీ సాంబమూర్తి, కాళేశ్వరం ఎస్ఐ శ్రీ తమాషా రెడ్డి మరియు పోలీసు సిబ్బంది గ్రామాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని ఇంటింటి తనిఖీలు చేపట్టారు తనిఖీల సందర్భంగా అనుమానితులు, నేరచరిత్ర కలిగిన వ్యక్తుల వివరాలను సేకరించి ప్రత్యేకంగా పరిశీలించారు. అలాగే వాహనాల తనిఖీలు నిర్వహించి రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు తదితర ధ్రువపత్రాలను పరిశీలించారు. నంబర్ ప్లేట్లు లేని మూడు వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించి, యజమానులు నంబర్ ప్లేట్లు అమర్చిన అనంతరం విడుదల చేశారు.గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నాలుగు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా సేవించడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, నేరాల పెరుగుదలతో పాటు సామాజిక దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల సహకారంతో గ్రామాల్లో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయడంతో పాటు అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు ఇటువంటి ప్రత్యేక కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం నిర్వహిస్తామని పలిమెల పోలీసులు తెలిపారు.

## ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**



లక్షెట్టిపేట, జులై 7 (వుదయం ప్రతినిధి): ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం హెల్ప్ డెస్క్ లను తహసిల్దార్ దిలీప్ కుమార్ కలిసి సందర్శించి బూత్ స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేసిన ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజ్ ప్రక్రియ వేగవంతం చేసి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన



నాగిరెడ్డిపేట, జూలై 7(వుదయం): జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోడ్డు భద్రత, ఆటో రిక్షాల్లో సురక్షిత ప్రయాణం, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంవీఐలు కె. ఉదయ్ కుమార్, మహమ్మద్ రఫీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, 18 ఏళ్లలోపు వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయొద్దని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించరాదని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం.

ధర్మసాగర్ జులై 07( వుదయం ప్రతినిధి )ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం సమీపంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నక్క ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి, ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల ఇంచార్జ్ గంగారపు శ్రీనివాస్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 32 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటంలో పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ అనేకమైన పోరాటాలు చెయ్యడం జరిగింది.గుండె జబ్బుల చిన్నారుల కోసం ఉచిత గుండె ఆపరేషన్,వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు పెన్షన్ పెంపు , రేషన్ బియ్యం పెంపు, ఆరోగ్య శ్రీ , తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరులైన వారికోసం కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా,ఐదు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, పోలీస్ సెలక్షన్స్ లో కట్ ఆఫ్ మార్క్స్, ఇలా అనేకమైన పోరాటాలు చెయ్యడం జరిగింది.మందకృష్ణ మాదిగ సమ సమాజ నిర్మాణం కోసం,మనవ హక్కుల పరిరక్షణ కోసం అనేక రకాలుగా ఉద్యమ పోరాటాలు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో పొడిశెట్టి ప్రతాప్, మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు,సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు,బొడ్డు సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, మాచర్ల బాబు మాదిగ విహెచ్ పిఎస్ మండల అధ్యక్షులు, చింత రమేష్ బాబు , ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇస్లావత్ తండలో వైభవంగా సీత్లా పండుగహో



పర్వతగిరి , జులై 7 (వుదయం ప్రతినిధి):

గిరిజనుల ఆరాధ్య దైవం సీత్లా పండుగను మండల వ్యాప్తంగా గిరిజనులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పర్వతగిరి మండలం ఇస్లావత్ తండ గ్రామంలోని ఇస్లావత్ తండా, ధరంసోత్ తండా, భూక్యా తండా , మూడు తండా, మంగళిబోడు తండాల్లో మహిళలు అమ్మవారికి నైవేద్యం, బెల్లం అన్నం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, పిల్లాపాపలను చల్లగా చూడమని వేడుకున్నారు. సాయంత్రం పశువులతో (దాటోడి) నిర్వహించారు.

గిరిజన యువతులు, మహిళలు, యువకులు సీత్లా భవానికి నైవేద్యం సమర్పించేందుకు డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ గ్రామ పొలిమెరకు తరలివెళ్లారు. సీత్లా భవానికి నైవేద్యం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలో వచ్చే పెద్ద పుష్యాల కార్తె మొదటి వారంలో ఈ పండుగను నిర్వహిస్తారు. వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని, తండా వాసులు ఆరోగ్యంగా ఉండాలని, పశు సంపద అభివృద్ధి చెందాలని గిరిజనులు సీత్లా భవానికి మొక్కుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి, సునీత, యాకమ్మ , బుజ్జి, విమల, లాక్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ కన్వీనర్ తక్కలపెల్లినీ పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



ఖానాపురం, జూలై 7 (వుదయం ప్రతినిధి):బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపెల్లి రవీందర్ రావు అనారోగ్యానికి గురై హైదరాబాదులోని యశోద హాస్పిటల్లో చికిత్స పొంది కోలుకొని హైదరాబాదులోని తన కూతురు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నియోజకవర్గ కోఆర్డినేటర్ ను మండలంలోని ధర్మారావుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి పరామర్శించి సానుభూతి వ్యక్తం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నడిపెల్లి రాజేశ్వర్ రావు, అడ్డూరి మోహన్ రావు, చెంచాల కృష్ణ, తోట రవి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వజనిత్ స్కూల్ కరస్పాండెంట్ ఎర్రబెల్లి హరి కుమార్ మృతి



పర్వతగిరి , జులై 7 ( వుదయం ప్రతినిధి ) :వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన విశ్వజనిత్ స్కూల్ కరస్పాండెంట్ ఎర్రబెల్లి హరి కుమార్ కొద్దిసేపటి క్రితం స్వర్గస్తులైనారు. శనివారం రోజున ఆశాల పెల్లి గ్రామ శివారు నందు రేణుక ఎల్లమ్మ దేవాలయ రోడ్డుపైన అకస్మాత్తుగా భార్యాభర్తల పైన చెట్టు పడిపోవడం ఆ తదుపరి చికిత్స కోసం ఎంజీఎం నుండి చక్రవర్తి హాస్పిటల్ కు వెళ్లి మంగళవారం కొద్ది సేపటి క్రితం స్వర్గస్తులైనారు.కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు,విశ్వజనిత్ స్కూల్ ఉపాధ్యాని, ఉపాధ్యాయులు, విద్యార్థిని , విద్యార్థులు శోకసముద్రంలో మునిగిపోయారు.విశ్వజనిత్ స్కూల్ కరస్పాండెంట్ ఎర్రబెల్లి హరి కుమార్ చాలా మర్యాదకంగా అందరితో కలిసి, సంతోషంగా ఉండేవారని హరీకుమార్ లేని లోటు మర్చ లేనిదని ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు.





## నారాయణపురంలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పరిశీలన







## ధర్మసాగర్ మండల విద్యాశాఖ అధికారిగా శ్రీదేవి.



## ప్రైవేట్ స్కూల్ బస్సులపై ఆర్టీఓ కొరడా.









## ప్రజావాణిలో 16 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ









# వధూవరులను ఆశీర్వదించిన




# ఓటర్లకు సహకరించేందుకు వీలుగా హెల్ప్ డెస్క్ లు













# పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



# పేదల ఇళ్ల స్థలాలపై ఫారెస్ట్ అధికారుల ఆంక్షలు ఎత్తివేయాలి: భూక్యా జాన్సన్ నాయక్



# ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి







## ట్రాక్టర్-ద్విచక్రవాహనం ఢీ..ఒకరు మృతి



## మహిళల ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది...







## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి...







## వైద్యుల సంరక్షణ బాధ్యత ప్రజలదే..





## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి ఎస్సీ విద్యార్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ...



